# శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిరోధానికి ప్రత్యేక కార్యక్రమం

**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి. :** ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు పూర్తిగా మానివేయాలని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని సమాజానికి మంచి ఆరోగ్యాన్ని మనందరం కలిసి ఇవ్వాలని శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ,విద్యాసంస్థల వ్యవస్థాపక అధినేత నల్లమిల్లి శేషారెడ్డి అన్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, ప్రకృతికి అనుకూలమైన సంచుల వాడకాన్ని ప్రోత్సహించాలిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏలూరు అగ్రహారం సమీపంలోని శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం మరియు పర్యావరణ హిత సంచుల వాడకంపై ఆదివారం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ , శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ జి చంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ వి సుభాష్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ దుర్గ ప్రసాద్ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలను వివరిస్తూ, ప్రత్యామ్నాయంగా కాగితం, జ్యూట్, గుడ్డ, చెత్త పదార్థాలతో తయారైన సంచులు వాడాలని ప్రచారం చేయబడింది. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పునర్వినియోగ సంచులను స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు. కిరాణా షాపులు ఫ్యాన్సీ స్టోర్లు దుకాణాల్లో ప్లాస్టిక్ వాడొద్దంటూ శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు ప్రజలకు అవగాహన కలిగించారు.




## ఉత్తమ ఉపాధ్యాయులుగా కొత్తపల్లి జ్యోతి, రజినీలకు అవార్డులు




**దెందులూరు ,సెప్టెంబర్ 7 నవభూమి :** అంకితభావం, క్రమశిక్షణ పట్టుదలతో ఏ రంగంలోనైనా గుర్తింపు తెస్తుందని ఏలూరు జిల్లా కామన్ బోర్డ్ ఎగ్జామ్స్ సెక్రటరీ సర్వేశ్వరరావు అపుస్మ రాష్ట్ర అధ్యక్షులు కే తులసి విష్ణు ప్రసాద్ అన్నారు. ఏలూరులో దెందులూరు నియోజకవర్గం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల పంపిణీ జరిగింది. దెందులూరు సెంట్ మేరీస్ యూపీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయురాలు గా పనిచేస్తున్న కొత్తపల్లి జ్యోతి, తోట రజిని లకు అవార్డులు ప్రశంస పత్రం అందజేసి అధికారులు యూనియన్ రాష్ట్ర జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. దెందులూరు నియోజకవర్గం అపూస్మా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎస్ రాజు కోశాధికారి జయరాజు కార్యదర్శి తంబి,సెయింట్ మేరీస్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద ఎత్తున ఉన్నారు.

## ఆడమిల్లి పంచాయతీలో వేగంగా స్మార్ట్ కార్డుల పంపిణీ



**దెందులూరు సెప్టెంబర్ 7 నవ భూమి :** తమ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందని డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డును సైతం అధికారులతో కలిసి ఇంటింటికి అందించడం జరుగుతుందని ఆడమిల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు అన్నారు.కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామములో గ్రామ సర్పంచ్ శ్రీ గూడపాటి కేశవరావు ఆధ్వర్యంలో...స్మార్ట్ కార్డుల పంపిణి 100% సక్సెస్ గా పంపిణీ కార్యక్రమం జరిగినదని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు.ఉప్పాల రామకృష్ణ వరప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు

## భవిష్యత్ వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వానిదే



**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని విభాగాల కార్యకర్తలుపార్టీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సమిష్టితో ప్రజా వ్యతిరేక విధానాలతో పోరాడదమని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి పిలుపునిచ్చారు. ఆదివారం దెందులూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జనరల్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత నూతనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా ఎంపికైన బల్లా విజయకుమార్ అలియాస్ పండు, వైసీపీ నాయకులు , ఇజ్రాయిల్ మర్యాదపూర్వకంగా దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరిని కలిశారు. ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున శాంతియుతంగా పోరాటం చేద్దామని పలువురు నాయకులు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కొఠారు తెలిపారు.

## లింగంపాడులో ఇంటి పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

### ప్రభుత్వాదేశాలతో ఇంటిపన్ను వసూళ్లపై భీమడోలు పంచాయతీ పరిధిలో స్పెషల్ డ్రైవ్

**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి :** పంచాయతీరాజ్ శాఖ ప్రభుత్వ ఆదేశాలతో స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా ఇంటి పన్నులు వసూలు చేసేందుకు భీమడోలుగ్రామ పంచాయతీ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ తెలిపారు. ఆదివారం సైతం భీమడోలు పంచాయతీ పరిధిలోని లింగంపాడు ప్రాంతంలో సచివాలయం పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా ఇంటి పన్ను వసూల్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు భీమడోలు మండలం భీమడోలు గ్రామపంచాయతీ హేబిటేషన్ లింగం పాడు నందు ఇంటి పన్నుల కలెక్షన్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్షన్స్ సిబ్బంది అందరూ కూడా లింగం పాడు నందు కలెక్షన్ కార్యక్రమాన్ని ఇంటి పన్నుకు సంబంధించి స్వర్ణ పంచాయతీ నందు కలెక్షన్ చేశారు.



## ఘనంగా గోపన్న పాలెం హైస్కూల్ హెచ్ ఎం మరీదు మనోహర్ ఉద్యోగ విరమణ సన్మానం



**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి. :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం తో పాటు ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ విద్యను అందిస్తూ రాష్ట్రమంతా తిరిగి ప్రభుత్వ పాఠశాలలో రీజినల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో డాక్టర్ సాధించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాల్లోకి వెళ్లేందుకు కృషి చేసిన దెందులూరు మండలం గోపన్న పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గా పనిచేస్తున్న డాక్టర్ మరీదు మనోహర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఏలూరులోని శ్రీరామ నగర్ 6వ రోడ్ లోని పెట్రోల్ బంకు పక్కన శరణ్ పారడైజ్ అపార్ట్మెంట్ లో ఉద్యోగ విరమణ కార్యక్రమం గౌడ్ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చలమోలు అశోక్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారులు మాసగిరి శ్రీనివాసరావు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేస్తున్న ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయుడు హెచ్ఎం డాక్టర్ మరీదు మనోహర్ శ్రీమతి సత్యవతి దంపతులను పలువురు ప్రముఖులు ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు భారీ గజమాల పూలదండలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ ,పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆయన దెందులూరు మండలం తో పాటు ఏలూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతం విద్యార్థులు బాగా చదివి ఉన్నతి స్థితికి రావడానికి ప్రణాళికలతో విద్యార్థులు సక్రమంగా చదివే విధంగా ఎంతో కృషి చేసి డాక్టరేట్ పొందాలని పలువురన్నారు. ఈ కార్యక్రమంలో వీరంకి చిరంజీవి, దుర్గా ఫైనాన్స్ అధినేత మల్లికార్జునరావు, వీరంకి చిరంజీవి, శ్రీధర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సూపర్ హిట్ సభ కాదది, సూపర్ ఛీట్ సభ

- చంద్రబాబు 4 మార్లు ముఖ్యమంత్రి అయ్యారు ఏ ఒక్క హామీని అయినా పూర్తిగా నెరవేర్చారా
- వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు
- అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఫెయిల్యూర్
- చీటింగ్ ,దగా, మోసం వంచనకు కేరాఫ్ చంద్రబాబు
- ప్రజలకు క్షమాపణ చెప్పి జిల్లాకు రావాలి



**అనంతపురం సెప్టెంబర్ 07 నవభూమి బ్యూరో:** చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలను నెరవేర్చడు. ఇప్పటివరకు నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయ్యారని ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇస్తారని, 2024 ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలతోపాటు 140 హామీలను ఇచ్చారని ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదు. సూపర్ సిక్స్ హామీలలో తల్లికి వందనం, పెన్షన్ స్కీమ్, ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలలో చంద్రబాబు నాయుడు కోత విధించారు. చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్య అని ,వాటిని పక్కన పెట్టేసి అమరావతికి మాత్రమే పరిమితయ్యారు. వెలిగొండ ప్రాజెక్ట్ గురించి పట్టించుకోవడం లేదు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు అనుమతులు తీసుకొచ్చేందుకు ఎందుకు చిత్తశుద్ధి చూపించడం లేదు. హంద్రినివా వెడల్పులో భాగంగా గత ప్రభుత్వం 6300 క్యూసెక్కులకు అనుమతులిచ్చి పనులు ప్రారంభిస్తే దానిని 3800 క్యూసెక్కులకు కుదించడం వంచనకాదా ఇది రాయలసీమ జిల్లాల ప్రజలను మోసం చేయడం కాదా? కాలువల వెడల్పు చేసి డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం పూర్తిచేసిన తర్వాత చేయాల్సిన కాలువ లైనింగ్ పనులను కేవలం చిత్తూరు జిల్లాకు నీటిని తీసుకెళ్లేందుకు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం జిల్లా రైతులకు మోసం చేయడం కాదా?. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను వంచిస్తున్న మీకు అనంతకు రావడానికి అర్హత ఉందా చంద్రబాబూ పయ్యావుల కేశవ్ ఫెయిల్యూర్ మినిస్టర్. మరో మంత్రి సవితమ్మ పులివెందులకు వెళ్లి దొంగ ఓట్లు వేయించే శ్రద్ధ జిల్లా ప్రజల పట్ల లేదు. మరో మంత్రి సత్యకుమార్ జాదవ్ డిల్లీలో ఉంటాడో, లక్నోలో ఉంటాడో, బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఉంటాడో, సొంత వ్యవహారాలు చక్కపెట్టుకుంటుంటాడో ఎవరికీ తెలీదు. రాక్రీట్ సంస్థ ఇప్పటికీ 20 కోట్ల విలువైన యంత్రాలను జగనన్నకాలనీల్లోనే ఉంచుకుని ఎదురు చూస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎమ్మెల్యేలకు ప్రతి ఇంటికీ 10 వేలు ఇవ్వాలంట. ప్రజలారా ఎమ్మెల్యేలకు రూ. 10 వేలు ఇచ్చేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా అంటూ ప్రజలను ప్రశ్నించారు.

# 9న వైసీపీ అన్నదాత పోరు



**బాపట్ల – నవభూమి :** ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు రైతన్నకు బాసటగా వైయస్సార్‌సీపీ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే,శాసన సభ మాజీ డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి అన్నారు.యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలిని బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఆదివారం వైసీపీ పార్టీ కార్యాలయంలో మండల, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతను పలు రకాలుగా ఇబ్బంది పెడుతున్న ఈ కూటమి ప్రభుత్వం చరిత్రలో లేదన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని కంటికి రెప్పలా కాపాడమన్నారు. నాణ్యమైన విత్తనాలు మొదలు రైతు భరోసా,ఇన్పుట్ సబ్సిడీ తదితర పథకాలు ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి కృషి చేశామన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల పరిస్థితి అతిదయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికి ఖరీఫ్,రబీ, రెండు సిజన్ అయిపోయిందన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికి రైతులకు కనీసం రైతు భరోసా కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.సకాలంలో వేయాల్సిన యూరియా కూడా బ్లాక్ మార్కెట్‌కి తరలి రైతుల నెత్తిన పెనుబారంగా మారిందన్నారు.వచ్చిన యూరియా కూటమి నాయకుల ఇళ్లకు వెళ్ళుతుంది తప్ప సన్నా,చిన్నకారు రైతులకు ఒక బస్తా కూడా దొరకటం లేదన్నారు.యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి ఎరువులను పక్కదోవలో అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఉచిత పంట భీమాను పునరుద్ధరించి అందరికీ వర్తించేలా చూడాలన్నారు.పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు.రైతులకి ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాలకు నిరసనగా ఈనెల 9వ తేదీన రెవెన్యూ డివిజనల్ కేంద్రం వద్ద రాష్ట్ర పార్టీ నాయకుల ఆదేశానుసారం నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గము నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం అన్నదాత పోరు పోస్టర్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్,చేజర్ల నారాయణ రెడ్డి,జోగి రాజా,నాయుడు జల రామిరెడ్డి,చెల్లా రామయ్య,మండే విజయ్ కుమార్,వడ్డీముక్కల దేవిడ్,కొక్కిలిగడ్డ చేంచయ్య,బొలిమేర అనిల్ కుమార్,కటికల యెహోషువ,ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,సీకే నాయుడు, ఇనగలూరి మాల్యాద్రి,దేవరకొండ గోపి,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు చంద్రబాబు ఎన్నో హామీలు ఇస్తారు

- అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య
- బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

**అనంతపురం.సెప్టెంబర్ 07 నవభూమి బ్యూరో:** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి, ఎన్నికల ప్పుడు ఇచ్చిన హామీలు మరిచి, ప్రజలను తీవ్రంగా మోసం చేసిన చంద్రబాబు ప్రభుత్వంపై, మండిపడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో గోరంట్ల మండలం కమ్మవారి పల్లి , సోమందేపల్లి మండలం నాగినయనచెరువు పంచాయితీల నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులతో "రీకాలింగ్ చంద్రబాబు" మేనిఫెస్టో ఆవిష్కరించారు.రీకాలింగ్ చంద్రబాబు" మేనిఫెస్టో పేరుతో ఇంటింటికి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు.ప్రతి ఒక్కరూ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ, మీ కుటుంబానికి ఎంత మోసం జరిగిందో తెలుసుకోవాలని ప్రతి ఒక్కరికి పెనుకొండ నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ ఉషాశ్రీ చరణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు



## మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు పరామర్శించిన మండలం టిడిపి అధ్యక్షులు మాగంటి మిల్లు బాబు



**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి. :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామ టిడిపి నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మాడి మోహన్ రావు అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించిన దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పర్సా వెంకటరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు వేమన రామ గౌడ్, మోదుగుమూడి రాంబాబు పలువురు నాయకులు ఉన్నారు

## తన విద్యార్థులతో సందడి చేసిన హెచ్ఎం మనోహర్



**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి :** గోపన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తూ పదవి విరమణ చేసిన మరీదు డాక్టర్ మనోహర్ విద్యార్థులతో కలిసి సందడి చేశారు. పదవి విరమణ సభలో తన దగ్గర చదువుకున్న 35 సంవత్సరాల క్రితం చదివిన విద్యార్థులతో కలిసి ఉద్యోగ విరమణ సందర్భంగా సందడి చేశారు.

## అన్నదాత పోరు వాల్‌పోస్టర్ విడుదల

### రైతులకు మద్దతుగా వైసీపీ ఆధ్వర్యంలో రైతు పోరు



**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి. :**రైతన్నలకు అండగా వైఎస్ఆర్సీపీ ఈనెల 9న జరగనున్న 'అన్నదాత పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఈరోజు ఏలూరు అశోక్ నగర్ లోని దెందులూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించిన దెందులూరు మాజీ శాసనసభ్యులు శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జిల్లా పార్టీ కార్యదర్శి డివిఆర్ కే చౌదరి, దెందులూరు జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం,బళ్ల పండు, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దెందులూరు నియోజకవర్గం క్యాంపు కర్యాలయంలో ఈనెల తొమ్మిదో తేదీన యూరియా ఎరువులు కొరతపై రైతు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు.

## మీ గొంతు మూగపోవడం మాకు తీరని లోటు





**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి.** జనసేన పార్టీ ప్రారంభం నుండి పార్టీని ఎంతగానో అభిమానిస్తూ, జనసైనికులను ప్రోత్సహిస్తూ, వైసిపి అరాచక పాలన నడుస్తున్న రోజుల్లో కూడా వేగివాడ లో ఎవరికీ తగ్గకుండా,పథకాల కోసం లొంగకుండా మా ఇంటి దగ్గర జనసేన పార్టీ మీటింగ్ పెట్టుకోండి అని చెప్పి,పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు గత 4 సంవత్సరాలుగా మీ ఇంటి ముందు ఆవరణలోనే అట్టహాసంగా జరుపుకోవడానికి జనసైనికులను ఎంతో ధైర్యంగా ప్రోత్సహించిన మీ గొంతు మూగపోవడం మాకు తీరని లోటు ఆంటీ,మేము వేగివాడలో ఎన్నికల ప్రచారం కూడా మీ దగ్గర నుండే మొదలుపెట్టాము%ొ%.మీరు జనసేన పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటామాని దెందులూరు జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆది శేషు లక్ష్మీ దంపతులు అన్నారు.గత కొన్నిరోజుల క్రిందట వేగివాడకి చెందిన మేకల రమణ గారి తల్లి మాకెంతో ఆప్తురాలు,నిత్యం మా శ్రేయస్సును ఆకాంక్షించి జనసేన పార్టీ మీద అభిమానంతో మెలుగుతూ మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించే మేకల ధనలక్ష్మీ అమ్మ గారు గుండెపోటుకు గురై రమేష్ కార్డియాక్ లో చికిత్స పొందుతుండగా వెళ్ళి వారిని కొఠారు ఆదిశేషు పరామర్శించడం జరిగింది,ఆ తర్వాత రెండురోజులకే ఆమె కాలం చెయ్యడం మాకు జనసేన పార్టీకి తీరని లోటు%ొ%అమ్మా జనసేన పార్టీ పట్ల మీరు చూపిన ప్రేమాభిమానాలు ఎప్పటికీ మాతోనే మాలోనే చిరకాల జ్ఞాపకంగా నిలిచిపోతాయని తెలియచేస్తూ మీకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు కొఠారు లక్ష్మీ అన్నారు. వారితోపాటు ఏలూరు జనసేన పార్టీ కార్యాల ఇంచార్జ్ తిరుపతి వాసు ఉన్నారు



# వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ సమాజానికి వెలుగునిచ్చే దీపం కావాలి

**నెల్లూరు,సెప్టెంబర్ 7,(నవభూమి)::** కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని.. భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో మొట్టమొదటి సీబీఎస్ ఈ సిలబస్ తో విద్యా బోధన చేసే వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ తన చేతుల మీదుగా జరపడం చాలా సంతోషంగా వుందన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో 35 సంవత్సరాలుగా నాణ్యతా ప్రమాణాలతో విద్యాబోధన చేసే వివేకానంద స్కూల్ గత విద్యా సంవత్సరంలో 130మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తే రాస్తే అందులో 127మంది అత్యుత్తమ మార్కులు పాస్ అయ్యారన్నారు.ప్రవేట్ విద్యా రంగంలో 1991 నుంచి మంచి అకడమిక్ ట్రాక్ రికార్డ్ వుందన్నారు.నిజమైన విద్య అంటే జ్ఞానం మరియు విలువలని ఈ రెండు కలిసినప్పుడు మాత్రమే సమాజానికి ఉపయోగపడే పౌరులు తయారవుతారన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పాలని వివేకానంద స్కూల్ యాజమాన్యానికి సూచించారు. వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యనభ్యసించే విద్యార్థినీ,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు.కష్టపడి చదివి గురువులకు,తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,బుచ్చి మున్సిపల్ ఛైర్మన్ మోర్ల సుప్రజ,ఎఎంసి ఛైర్మన్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి,టిడిపి బుచ్చి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు,టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి,యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, తేజా డెవలపర్స్ అధినేత శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వలిలో సొసైటీ గూడెంలో పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి



**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి :** రైతులుకి అవసరమైన యూరియా ఇలాంటి ఇబ్బంది లేకుండా అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని బ్లాక్ మార్కెట్కు తరలిపోయే అవకాశమే లేదని ఏలూరు వ్యవసాయ అధికారి అబీబ్ బాషా అన్నారు. ఆదివారం దెందులూరు మండలం కొవ్వలి సహకార సంఘం సొసైటీ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు తో కలిసి పరిశీలించారు.జిల్లా వ్యవసాయ అధికారైన శ్రీ హబీబ్ భాష యూరియా అమ్మకాలను పరిశీలించడానికి కొవ్వలి సొసైటీ నందు ఆకస్మిక తనిఖీ చేశారు .రైతులతో మాట్లాడి యూరియా లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.

# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురం,సెప్టెంబర్ 07 నవభూమి:** యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం రాప్తాడు మండలంలోని ప్రసన్నాయనపల్లి పంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి రోడ్ లో ఉన్న మార్క్ఫెడ్ స్టాక్ స్టోర్ చేసే అవేజ్ గౌడౌన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ కు ఇంతవరకు ఎంత యూరియా వచ్చింది, రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు ఎంత యూరియా పంపించారు, గతేడాదికన్నా ఎక్కువ వచ్చిందా, తక్కువ వచ్చిందా, ఎంత నిల్వ ఉంది, యూరియా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవేజ్ గౌడౌన్ నుంచి రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు యూరియా పంపించడంపై దృష్టి సారించాలన్నారు. సీఎంఏఐడి యాప్ ద్వారా యూరియా డిస్పోజ్ సజావుగా చేపట్టాలన్నారు. యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే లేదా అధిక ధరల అమ్మకాలుకు సంబంధించిన ఫిర్యాదులు కొరకు జిల్లా కలెక్టరు వారి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8500292992 కు ఫోన్ చేసి సమస్యను తెలియజేయవచ్చన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అవేజ్ గౌడౌన్ కు ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రెండు వేల టన్నుల యూరియా రావడం జరిగిందని, ఈరోజు కోరమండల్ యూరియా 300 మెట్రిక్ టన్నులు, పిపిఎల్ యూరియా 200 మెట్రిక్ టన్నులు వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, గౌడౌన్ మేనేజర్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో యూరియా



**మాడుగుల సెప్టెంబర్ 8 నవభూమి:** మండలం లోని 29 పంచాయితీల్లో ఆదివారం గ్రామ సభ నిర్వహించారు.గ్రామ సభల్లో భాగంగా ఎంపిడిఓ కె.అప్పారావు , తహసిల్దార్ కె.రమాదేవి , ఎస్ఐ నారాయణ రావు తో కూడిన త్రీమెన్ కమిటీ సభ్యులు రైతు సేవా కేంద్రాల్లో , సహకార సంఘాల్లో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు.పరిశీలించిన అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఈ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలం లోని యూరియా కొరత ఉండదని,ఒకటి రెండు రోజుల్లో పూర్తి స్థాయి లో యూరియా అందుబాటులోకి వస్తుందని వారు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు శ్రీ వెంకట మోదమాంబ కలాసి యూనియన్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



**మాడుగుల సెప్టెంబర్ 8 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మోదకొండమ్మ అమ్మవారి శతకం పట్టు వద్ద గల శ్రీ వేణు గోపాలస్వామి వారి ఆలయం లో మంగళవారం భారీ అన్నసమారాధన కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ వెంకట మోదమాంబ కలాసి యునియన్ వారు తెలిపారు.కావున గ్రామం లో భక్తులు అందరూ స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా అభివృద్ధికి సహకరిస్తున్న

# కస్టమర్‌లందరికీ ధన్యవాదాలు

- ఒక్కబ్రాంచ్‌తో ప్రారంభమై..5 వేల బ్రాంచీలకుపైగా అభివృద్ధి చెందిన బ్యాంక్ "బ్యాంక్ ఆఫ్ ఇండియా"
- బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ జోన్ జోనల్ మేనేజర్ ఎంవివి బంగారురాజు
- ఘనంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా 120వ వార్షికోత్సవం







**నెల్లూరు,సెప్టెంబర్ 7, (నవభూమి)::**బ్యాంక్ ఆఫ్ ఇండియా 120వ వార్షికోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ జోన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ముత్తుకూరు రోడ్డులో ఉన్న పివిఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా 120వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.120వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ జోన్ జోనల్ మేనేజర్ ఎంవివి బంగారు రాజు,విజయవాడ జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ పి మహంతి,బ్యాంక్ మేనేజర్లు పాల్గొని.. కేక్ కట్ చేసి.. బ్యాంక్ ఆఫ్ ఇండియా 120వ వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు.అనంతరం విశ్రాంతి ఉద్యోగులతోపాటు బ్యాంక్ ఆఫ్ ఇండియా అభివృద్ధికి సహకరిస్తున్న కస్టమర్లకు శాలువాలతో ఘనంగా సత్కరించి.. మెమొంటోలను అందజేశారు.చిన్నారులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ జోన్ జోనల్ మేనేజర్ ఎంవివి బంగారురాజు మాట్లాడుతూ 1906వ సంవత్సరంలో సెప్టెంబర్ 7వ తేదీన మొదటి బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభమై.. నేటికీ 5వేలకు పైగా బ్రాంచులకు చేరుకుందన్నారు. అలాగే 50 లక్షల రూపాయలతో ప్రారంభమై.. 15 వేల కోట్లలకు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో 16 వేల కోట్లకు లక్ష్యంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకెళ్తుందన్నారు.దేశ విదేశాలలో బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచులు ఉన్నాయన్నారు.తక్కువ వడ్డీలతో కస్టమర్లకు పలు రకాల రుణాలు అందిస్తున్న ఏకైక బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్నారు.కస్టమర్లకు సరైన పద్ధతిలో తక్కువ వడ్డీతో బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాల సౌకర్యం అందిస్తుందన్నారు.బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ కు అభివృద్ధి సహకరిస్తున్న కస్టమర్ లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా నెల్లూరు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సందీప్ కుమార్ రాజు,నాగేశ్వర్,బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్లు,బ్యాంక్ సిబ్బంది,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## 10న ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్

# విజయోత్సవ సభపై చర్చించిన మంత్రులు





**అనంతపురం సెప్టెంబర్ 07 నవభూమి:** ఈ నెల 10 న అనంతపురం జిల్లాలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సక్సెస్ మీట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి సభ ప్రాంగణాన్ని,వేదిక , వీఐపీ పార్కింగ్, భారీగా తరలివచ్చే జన సమీకరణ ,భోజన సౌకర్యం, వాహనాల ఏర్పాట్లు, ట్రాఫిక్ పై మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలతో మంత్రి అనగానే సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి,మంతెన సత్యనారాయణ రాజు స్థానిక ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా జన సమీకరణ వాహనాలు ఏర్పాట్లపై సంబంధిత ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా మాట్లాడారు. రాయలసీమ జిల్లాలోని అనంతపురంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు కూటమి పార్టీల మంత్రులు ఎమ్మెల్యేలతో నిర్వహించే సూపర్ సక్సెస్ సభ ను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ రాంప్రసాద్ రెడ్డి మంతెన సత్యనారాయణ రాజు ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అక్కడే ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో మంత్రులు ప్రత్యేకంగా మాట్లాడారు.రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ రాంప్రసాద్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ కోవెలమూడి రవీంద్ర సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్య నారాయణ రాజు , ఎమ్మెల్యేలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పల్లె కుటుంబ సభ్యులైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,తో కలసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం పల్లె నివాసం ఎంతో అద్భుతంగా ఉందని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలి



**అనంతపురం,సెప్టెంబర్ 07 నవభూమి:**పకడ్బందీ ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి యూరియా పంపిణీపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, మార్క్ ఫెడ్ డిఎం, ఏపీఎమ్ఐపి పిడి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ప్రైమరీ సెక్టార్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా పంపిణీ ప్రణాళిక రూపొందించాలని, దాని ప్రకారం యూరియా పంపిణీ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. యూరియా కోసం జిల్లాలో ఎక్కడా పెద్ద క్యూలైన్ ఉంది అనేది రాకూడదన్నారు. ఏ మండలానికి ఆ మండలానికి యూరియాను ఖచ్చితంగా పంపించాలని, సంబంధిత మండల రైతులు ఆ మండలంలోనే యూరియా తీసుకొనేలా చూడాలని, వేరే మండలానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు యూరియా పంపిణీ ప్రణాళిక ప్రకారం జరగాలన్నారు. యూరియా పంపిణీలో మండల అధికారులు 100 శాతం జాగ్రత్తగా, పద్ధతిగా, సీరియస్ గా పని చేయాలన్నారు. ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం ప్రకారం వచ్చే సోమవారం నుంచి ఆదివారం దాకా రైతు సేవా కేంద్రాలకు, ప్రైవేట్ వారికి ఈ వారంలో ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుంది అనేది చూసుకొని, ఎంత స్టాక్ కావాలో తెలియజేయాలన్నారు. ఆయా కేంద్రాలకు వీఆర్వోలను నియమించాలన్నారు. ఈ సీజన్లో ఈ పంట నమోదును పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో

# పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్లను పూర్తి చేయాలి

**అనంతపురం సెప్టెంబర్ 07 నవభూమి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో ఆదివారం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న విజేత మార్ట్ పక్కన, కేశవరెడ్డి స్కూల్ లో, సంఘమిత్ర నగర్ ఎక్స్టెన్షన్, వివిఐపి, విఐపి పార్కింగ్, తదితర 15 ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పలు పార్కింగ్ స్థలాలలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పార్కింగ్ స్థలాలను శుభ్రం చేయాలని, రోలింగ్ చేయడం, పోల్స్ తొలగించడం, లెవెలింగ్, ఎంట్రీ, ఎగ్జిట్ ఏర్పాటు, మార్కింగ్ చేయడం చేయాలని, వేగంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకీర్, సర్వే ఎడి రూప్లా నాయక్, తహసీల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.





# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**మాడుగుల సెప్టెంబర్ 8 నవభూమి:** మండలంలోని సమీప అడవి అగ్రహారం గ్రామం లో శుక్రవారం రాత్రి 11:30 ప్రాంతం లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇద్దరి ఇల్లు దగ్ధం అయ్యాయి.గ్రామం లోని దాలిబోయిన అప్పారావు , దాలిబోయిన నారాయణ రావు ల ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యాయి.స్థానిక గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం అందించడం తో మంటలను అదుపు చేసినట్లు బాధితులు తెలిపారు.అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసే లోపే అప్పటికే ఇంట్లో బీరువా , కోళ్ళు తదితర వంటివి విలువైన సామాగ్రి కాలి బూడిదయ్యి లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటన పై సమాచారం అందుకున్న చీడికాడ తహసిల్దార్ రెవెన్యూ అధికారుల తో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారని , పిర్యాదు నమోదు చేసుకున్నట్లు బాధితులు తెలిపారు.

# అన్నదాతకు తోడుగా పోరు

## పోస్టర్లు విడుదల చేసిన దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి




**దెందులూరు సెప్టెంబర్ 7 నవభూమి :** కూటమి ప్రభుత్వం రైతులకు యూరియా కూడా సరఫరా చేయలేకపోవడం బాధాకరమని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు చౌదరి అన్నారు. శనివారం ఆదివారం ఏలూరు ఆయన కార్యాలయం ఎదుట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రాష్ట్రవ్యాప్తంగా యూరియా కోసం ధర్నాలు నిరసనలు ర్యాలీలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు ముందుగానే పంటలు పెట్టుబడి సాయం కాకుండా యూరియా కొరత అనే సమస్య లేకుండా చేశారన్నారు రైతులందరూ కూటమీ ప్రభుత్వ తీరును నిశితంగా గమనిస్తున్నారని వారికి సరైన సమాధానం చెప్పే సమయం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ముంగర సంజీవ్ కుమార్ డి బి ఆర్ కే చౌదరి, ముదుగురు సూర్యనారాయణ, నిట్టా గంగరాజు, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ జడ్పిటిసి నిట్టా గంగరాజు,బత్తుల రత్నకుమారి, బండ్ల విజయకుమార్ పండు గుంపుల ఇశ్రాయేలు.

# జిల్లా గ్రంథాలయంలో వ్యు లవ్ రీడింగ్ కార్యక్రమం



**అనంతపురం సెప్టెంబర్ 07 నవభూమి:**జాయింట్ కలెక్టర్, ఇన్చార్జ్ గ్రంథాలయ చైర్మన్ శివ నారాయణ శర్మ జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం జిల్లా కార్యదర్శి పి. రమ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం నందు 07-09-25 న ఆదివారం ఉదయం 10 గంటలకు వ్యు లవ్ రీడింగ్ అనే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో శిక్షకులు రిటైర్డ్ డీఎస్పీ హరి ప్రసాద్,డాక్టర్ అంకె రామలింగయ్య రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీరాములు రిసోర్స్ పర్సన్ మహేష్ పాల్గొన్నారు.విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడినది.తెలుగు వ్యాకరణం ఇంగ్లీష గ్రామర్ తో పాటు అనేక నీతి కథలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పి. కమ్మన్న ముత్యాలమ్మ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు,సీఎం చంద్రబాబు చిత్రపటాలకి పాలాభిషేకం

**బాపట్ల – నవభూమి :** అమరజీవి పొట్టి శ్రీరాములు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగులు విగ్రహం స్మృతివనం, మ్యూజియంనకు 6.8 ఎకరాలు భూమిని కేటాయించిన సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘ ఉపాధ్యక్షుడు బుర్లె అనిల్,మందపాటీ ఆంద్రెయ,తెలుగుదేశం పార్టీ నాయకులు బూర్లె రామ సుబ్బారావు,ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు కొత్తమాసు సత్యనారాయణ,ఆర్య వైశ్యులు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 8న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ



**అనంతపురం,సెప్టెంబర్ 07 నవభూమి:** ఈనెల 08వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## రెడ్ శాండిల్ మొక్కల వ్యాపారస్తుల చేతిలో మోసపోయిన మాజీ సైనికులకు బాసటగా మాజీ సైనిక సంక్షేమ సంఘం



**బాపట్ల - నవభూమి :** రెడ్ శాండిల్ మొక్కల వ్యాపారస్తుల చేతిలో మోసపోయిన మాజీ సైనికులకు బాసటగా మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నిలిచారు.రాయలసీమకు చెందిన వివిధ జిల్లాల మాజీ సైనికులు విజయవాడ కు చెందిన రెడ్ శాండిల్ వ్యాపారస్తుల చేతిలో పొలాలు కొని మోసపోగా, బాధిత మాజీ సైనికుల కు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాసటగా నిలిచి విజయవాడ లోని బెంజ్ సర్కిల్ సెంటర్లో గల వ్యాపారస్తుల కార్యాలయంలో చర్చలు జరిపి మోసగించిన వ్యాపారస్తుల తో మాట్లాడి తగిన విధంగా న్యాయం చేయాలని కోరారు. మాజీ సైనికులకు పట్ల అన్యాయం జరిగితే వూరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోక పోతే చట్ట పరమైన చర్యల కోసం పోలీసు ఉన్నతాధికారులను, రెవిన్యూ అధికారులను ఇంకా సంబంధిత అన్ని శాఖల అధికారులను కలిసి విషయాన్ని తెలియ జేసి, న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించడంతో, వ్యాపారస్తులు త్వరిత గతినా పరిష్కరిస్తామని మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కోశాధికారి కె ఉమామహేశ్వరరావు, బాపట్ల అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పీటా సారధి, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు బాధిత మాజీ సైనికులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు తప్పని సరిగా ఎరువులు అందిస్తాం






**మాడుగుల సెప్టెంబర్ 8 నవభూమి:** మండల కేంద్రం మాడుగులలో స్థానిక ఒకటవ సచివాలయం లో తహసీల్దార్ కె.రమాదేవి ఆధ్వర్యం లో ఆదివారం అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతుకు ఎరువులు అందిస్తామని , ఎవరూ ఎటువంటి ఆందోళన పడొద్దని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు యూరియా తప్పని సరిగా అందిస్తామని హామీ ఇచ్చారు.యూరియా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎడ్ల కళావతి,ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు,టీడీపీ మండల కార్యదర్శి పుప్పాల రమేష్, కో ఆపరేటివ్ అధ్యక్షులు కొట్నాల త్రినాథ్ రావు,బీజేపీ మండల కార్యదర్శి మండల సతీష్,స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాకర్ల

### సామాన్య కార్యకర్త వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఆత్మకూరు ,నవభూమి సెప్టెంబర్ 7:** ఉదయగిరి మండల కేంద్రంలోని దిలావర్ బావి వీధి నందు టిడిపి సామాన్య కార్యకర్త అయినటువంటి షేక్ నూరుల్లా కుమార్తె వివాహ వేడుకలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. నవ వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పుల్లారెడ్డి పల్లెలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**కాశినాయన సెప్టెంబర్ 07 (నవభూమి):** కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామంలో మేరీమాత ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం నుండి నిర్వహించినట్లు పుల్లారెడ్డి పల్లె యూత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైయస్సార్ కడప జిల్లాలోని వాలీబాల్ పట్ల ఆసక్తి ఉన్న జట్లు పోటీలలో పాల్గోవచ్చు అన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ 10 వేలు,ద్వితీయ బహుమతిగ రూ 5 వేలు ,తృతీయ బహుమతిగా రూ 3 వేలు , గెలుపొందిన జట్లకు బహుమతులు అంద జేస్తామన్నారు. పోటీలలో పాల్గొను క్రీడాకారులకు మధ్యాహ్నం తెలుగుదేశంపార్టీ నాయకులు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి, మరియు మన్యం మల్లి కార్జునరెడ్డి ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించ పడుతుందన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాద దురహంకారాన్ని వ్యతిరేకించండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ




**బాపట్ల - నవభూమి :** అమెరికా సామ్రాజ్యవాద దురహంకారాన్ని వ్యతిరేకించాలని ,?అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశం మీద విధించిన అధిక సుంకాలపై బాపట్ల పట్టణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చెపట్టారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశం మీద విధించిన సుంకాలు వల్ల భారత దేశంలో ఆర్థిక వ్యవస్థ క్షీణింప చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిన్న కుండిపోవటాన్ని తీవ్రంగా దూషించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుంకాల పేరుతో ప్రపంచ దేశాలపై అమెరికా చేస్తున్న పెత్తందారీ ధోరణికి వ్యతిరేకంగా వామపక్షాల ఆదివారం బాపట్ల లో నిరసన కార్యక్రమం జరిగింది. ప్రపంచ దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు సుంకాల పేరుతో అమెరికా బెదిరింపులకు దిగుతోందని విమర్శించారు. ప్రపంచ మంతట భయపడాలన్నట్లుగా ట్రంప్ ప్రకటనలు చేయడాన్ని తప్పుపట్టారు. సామ్రాజ్యవాద దురహంకారంతో వ్యవహరించడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇటీవల భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో కూడా భారత్ ని కించేపరిచేలా 40 సార్లు ట్రంప్ ప్రకటనలు చేశారని తెలిపారు. పార్లమెంట్ లో గంటన్నర సేపు ప్రసంగించిన సందర్భంగా ట్రంప్ ప్రకటనలను ప్రధాని మోదీ ఖండించకపోవడం సిగ్గుచేటన్నారు. దేశ ఔన్నత్యాన్ని కించపరిచే విధంగా ట్రంప్ మాట్లాడుతున్నా కనీసం స్పందించలేని మోదీ దేశానికి ప్రధాని కావడం మన దౌర్భగ్యమున్నారు.అమెరికా దురాగతాలకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. దేశంలోని వామపక్ష పార్టీలను, ప్రజాస్వామ్యవాదులను ప్రజా సంఘాలను కలుపుకుని అమెరికా విధానాలను ప్రజలు పక్షాన ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మేకల ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు ధోనిపూడి రవి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మామిడిబత్తుల అశోక్, ఆట్ల పోలి రెడ్డి, సిపిఐ బాపట్ల జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### తక్కువ ధరకు బంగారం పేరుతో

# దోచుకున్న నిందితుల అరెస్టు

- రూ.14 లక్షలు,కారు,సెల్ ఫోన్లు స్వాధీనం,7 గురు నిందితుల అరెస్ట్
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల - నవభూమి :** కర్ణాటక రాష్ట్రానికి చెందిన బంగారపు వ్యాపారులను మోసగించి దౌర్జన్యానికి పాల్పడిన ఏడుగురు నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరగా అరెస్టు చేయడమే కాక రూ. 14 లక్షలను,కారును,సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఘటన చీరాల రూరల్ ఈపురుపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.చీరాల డీఎస్పీ మొహమ్మద్ మోయిన్ ఈపురుపాలెం పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వివరాలు వెల్లడిరచారు.కర్ణాటక రాష్ట్రానికి చెందిన బంగారు ఆభరణాల తయారీదారులకు తక్కువ ధరకు బంగారు ఆభరణాలు విక్రయిస్తామని బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈపురుపాలెం గ్రామానికి పిలిపించి,వారిని బెదిరించి రూ. 14 లక్షల నగదు దోచుకుని వెళ్ళిన నిందితులను చీరాల రూరల్ పోలీసులు 24 గంటలలోపు అరెస్టు చేసినట్లు తెలిపారు.శనివారం కర్నాటక రాష్ట్రం శికారిపుర తాలూకా దొడ్డపేటకు చెందిన యువి నాగరాజుకు ముద్దాయిలు గంగావతి నివాసులు సాతుపాటి యువరాజు,బేతాడి శశికుమార్, బేతావది నాగరాజు,దొడ్డ గజ్జిలేర్ కిషోర్ కుమార్,సురతాని రవికుమార్,కవాడి హరీష్,చప్పిడి మురళీకృష్ణలు తక్కువ ధరకు బంగారం విక్రయిస్తామని ఫోన్‌లో పరిచయం చేసుకుని,ముందు కొంత బంగారాన్ని ఆటోనగర్ దగ్గర ఇచ్చి నమ్మకం కలిగించారని తెలిపారు.శనివారం ఫిర్యాదుదారుడు, అతని సోదరుడు రూ. 14 లక్షల నగదుతో కర్నాటక నుండి చీరాలకు వచ్చినట్లు తెలిపారు.వారిని చీరాల నుండి ఈపురుపాలెం గ్రామంలోని ఆటో నగర్ సమీపంలో రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న పొలం వద్దకు బంగారం తీసుకొని వేరేవాళ్ళు వస్తారు అని లోనికి తీసుకొని వెళ్లారన్నారు.అక్కడ ఏడుగురు నిందితులు ఫిర్యాదుదారుడిని,అతని సోదరుడిని కొట్టి,కత్తితో బెదిరించి,వారి వద్ద ఉన్న రూ. 14 లక్షల నగదు,సెల్ ఫోన్‌లను దోచుకొని కారులో పారిపోయారన్నారు.ఈ విషయమై కేసు నమోదు చేసుకున్న చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ తుషార్ డూడి దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశాలతో చీరాల డీఎస్పీ ఎమ్‌డి మోయిన్ పర్యవేక్షణలో చీరాల రూరల్ సిఐ పి. శేషగిరిరావు,ఎస్సై ఏ.చంద్రశేఖర్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ బాపట్ల ఐటి కోర్ బృందం అందించే సమాచారం ఆధారంగా,సీసీ కెమెరాలు,టోల్ ప్లాజాల నుండి పొందిన సమాచారం మేరకు మొత్తం 7 గురు ముద్దాయిలు కర్నాటక రిజిస్ట్రేషన్ కలిగిన కెఎ 37 ఎన్8637 అను నెంబర్ కలిగిన కారులో నరసరావుపేట మీదుగా దోర్నాల వైపు వెళు తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.దోర్నాల పోలీసులను అప్రమత్తం చెయ్యడంతో వారు నిందితుల కారును అడ్డగించినట్లు తెలిపారు.ఈపురుపాలెం ఎస్సై ఏ.చంద్రశేఖర్ సిబ్బందితో ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి చోరీకి గురైన రూ. 14 లక్షల నగదు,రెండు సెల్‌ఫోన్లు,కర్నాటక రిజిస్ట్రేషన్ కలిగిన కెఎ37ఎన్8637 అను నెంబర్ కలిగిన కారులను ముద్దాయిల నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని 24 గంటలలోపే కేసును చేదించి ముద్దాయిలను చాకచక్యంగా అరెస్టు చేసి,నగదును రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన చీరాల డీఎస్పీ ఏమ్‌డి మోయిన్, చీరాల రూరల్ సిఐ పి. శేషగిరిరావు,ఎస్సై ఏ.చంద్రశేఖర్,సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

## మాజీమంత్రి పల్లె,ఎమ్మెల్యే సింధూర రెడ్డి ,పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డిలకి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర డైరెక్టర్ యశోద రాయుడు





**అనంతపురం సెప్టెంబర్ 07 నవభూమి:** మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డినీ ఇటీవల నూతనంగా ఎన్నికైన రాష్ట్ర పశు ఉత్పాదక రంగ కార్పొరేషన్ డైరెక్టర్ యశోద రాయుడు వారి కుటుంబ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం టిడిపి ఎస్సీ మహిళా విభాగం నాయకురాలు రాష్ట్ర పశు ఉత్పాదక రంగ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకానికి ఎంతో తోడ్పాటు ఇచ్చి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని నూతన డైరెక్టర్ యశోద రాయుడు పేర్కొన్నారు. తనకు ఎంతో గుర్తింపు నుంచి ఎంతో విశ్వాసం ఉంచి రాష్ట్ర డైరెక్టర్ గా అవకాశం కల్పించిన పల్లె కుటుంబ సభ్యులను యశోద రాయుడు కుటుంబ సభ్యులు అనంతపురంలోని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేసి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్ర డైరెక్టర్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,మంత్రి నారా లోకేష్ కి మరీ ముఖ్యంగా పార్టీలో మాకు అత్యంత గుర్తింపు ఇచ్చి రాష్ట్రస్థాయి డైరెక్టర్ పోస్ట్ నియామకానికి అన్ని విధాలుగా తోడ్పాటునిచ్చిన మా ప్రియతమ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతలను చిత్తశు ద్ధితో నిర్వర్తిస్తానని అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలను అదే విధంగా చూస్తానని ఎమ్మెల్యే అప్పగించిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని రాష్ట్ర డైరెక్టర్గ గా నియామకమైన యశోద రాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రైతంగానికి సరిపడేంత యూరియా సరఫరా చేయాలి

**అనంతపురం సెప్టెంబర్ 07 నవభూమి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగానికి యూరియా కష్టాలు మొదలయ్యాయి.ఖరీఫ్ లో సరిపడినంత యూరియా సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున విఫలం అయిందని సిపిఐ మరియు ఏపి రైతు సంఘం సోమవారం చేపట్టే ఆందోళనకు జిల్లా రైతాంగం తరలి రావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరియు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ గత ఏడాది అతివృష్టి, అనావృష్టితో అనంతపురం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. అదేవిధంగా విత్తనాలు, ఎరువులు సరైన సమయంలో సరఫరా చేయలేని పరిస్థితి ఏర్పడింది.ముఖ్యంగా బ్లాక్ మార్కెట్‌కు యూరియా తరలించడంతో రైతుకు తీవ్ర కష్టాలు వచ్చాయి.బస్తా యూరియా రూ.260 అమ్మాల్సిన యూరియా రూ.350 నుంచి రూ.400కు అమ్మే పరిస్థితి కల్పించారు.అనంతపురం జిల్లాలో 8.50 లక్షల ఎకరాలు సాగుభూమి ఉంటే సాగైంది కేవలం 4.30 లక్షల ఎకరాలు మాత్రమే. కానీ యూరియా ప్రవేట్ బ్లాక్ మార్కెటుకి తరలిపోయింది. ఇది కారణమైన పరిస్థితి.గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపించామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా ఇంకా యూరియా కొరత వేధిస్తోంది. యూరియా కోసం ఎక్కడ చూసినా రైతులు బారులు తీరుతున్నారు.మంత్రులు,ప్రభుత్వ అధికారుల అండతో డిస్ట్రిబ్యూటర్లే యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించినా వారిపై చర్యలు శూన్యం.గత ఏడాది నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందజేయాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు రైతు మరింత అప్పుల్లో కూరుకిపోయాడు.సమస్యలపై రైతులు, ప్రతిపక్షాలు మాట్లాడితే యూరియా కొరత లేనప్పటికీ ప్రతిపక్ష పార్టీలు కావాలనే రాజకీయం చేస్తున్నారని చెప్పడం దారుణం అన్నారు క్షేత్రస్థాయిలో యూరియా ఎరువులు దొరకక రైతులు గంటల తరబడి క్యూలో ఉన్నప్పటికీ అరాకొరగా స్టాకు ఉండడంతో యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రైతాంగానికి సరిపడు యూరియాని అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రేపటి రోజున అనగా సెప్టెంబర్ 8న జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లో ఆందోళన నిర్వహిస్తున్నామని ఈ ఆందోళనలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని చిరుతల మల్లికార్జున కోరారు.

## రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు 2025 అందుకున్న పోరుమామిళ్ల నివాసి






**కాశినాయన సెప్టెంబర్ 0 7 (నవభూమి):** ఆదివారం కడప లోని శ్రీహరి జూనియర్ కళాశాలలో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం-2025 సమావేశంలో రాష్ట్ర సేవా రత్న అవార్డు ల లో భాగంగా పోరుమామిళ్ళకు చెందిన మోటపోతుల ,శివకుమార్ రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డును అందుకోవడం జరిగింది. చదువుకునే రోజుల నుండి తను పేదరికం లో ఉన్న తనకున్న దాంట్లో ఎంతో కొంత సహాయం చేస్తూ, పలు ధైవ కార్యాలలో పాల్గొంటూ పోరుమామిళ్ల మండలం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి సంస్థ ద్వారా పలు సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి పోరుమామిళ్ల , శ్రీ కాశినాయన, బి.కోడూరు, కలసపాడు , మండలం లోని పలు గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, వస్తు సామాగ్రి పంచడం, పోరుమామిళ్ల నందు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి ఆ చుట్టు ప్రక్కల గ్రామాల వారికి ఉచితంగా పరీక్షలు చేసి వారికి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. వారు చేసే ఇటువంటి పలు సామాజిక సేవలను గుర్తించి విస్తృతమైన సేవలు అందించడం వలన రాష్ట్రస్థాయి సేవా రత్న అవార్డు ఎన్నికైనందున అతనికి ప్రజా సంకల్ప వేదిక వారి ఆధ్వర్యంలో అవార్డును బహుకరించటం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు. మదిరే. రంగసాయిరెడ్డి , వారి బృందం పాల్గొన్నారు

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ

# ఏర్పాట్లపై విస్తృత సమీక్ష చేసిన మంత్రుల బృందం

**అనంతపురం,సెప్టెంబర్ 7 నవభూమి బ్యూరో:** ఈ నెల 10న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయోత్సవసభ నిర్వహణకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు, కూటమి ప్రభుత్వ నాయకులు , జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ముఖ్య నాయకులు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావు ల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమా, సి.ఎం. పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, రాయదుర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటివెంకటేశ్వర ప్రసాద్,సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐఏఎస్, జిల్లా ఎస్పీ జగదీష్ , జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ, రాష్ట్రకార్మికసంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్,అహుడా చైర్మన్ వరుణ్, బిజెపి నాయకులు తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రులు ముఖ్య నాయకులకు సూచించారు. సభ నిర్వహణకు సంబంధించిన పనులపై ప్రత్యేక దృష్టిని సారించి కార్యక్రమాన్ని విజయవ%శీ%తం చేయాలని మంత్రులు తెలిపారు. అనంతరం విజయోత్సవ సభకు జన సమీకరణ, వసతుల ఏర్పాట్లు, సబావేదిక పనులు ,పోలీసు భద్రతా చర్యలు, పార్కింగ్ స్థలాల కేటాయింపు, సీటింగ్ సౌకర్యాలు, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపు, హెలిప్యాడ్ పనులు, భోజన వసతి ఏర్పాట్లు, తాగునీటి సరఫరా , ట్రాఫిక్ నియంత్రణ, మీడియా సమన్వయ సహకారాలు, బారికెడ్స్ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అనంతరం సభ నిర్వహణ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్ల పనులకు సంబంధించి పలు విషయాలపై సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు పలువురు ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

